# సీఎం రేవంత్ భారీ కుంభకోణం.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోంది

ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి.. ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు.

పీఏసీ నియామకంలో కూడా రాజకీయాలా..

“పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు. ఇందులో టెండర్ దక్కించుకున్న సదరు కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీ జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారు. 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80% పని అంటే రూ. 1000 కోట్ల పని చేస్తోంది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇంత పెద్ద భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారు. తాను బీఆర్ఎస్ ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహించిన పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయి అవకాశం ఉంది” అని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సీఎం అతిషీతో పాటు ప్రమాణం.

ఆయన ఢిల్లీలో కేబినెట్ మంత్రిగా ఉన్నారు, అరవింద్ కేజ్రీవాల్ హయాంలో పర్యావరణం, అటవీ, వన్యప్రాణి, అభివృద్ధి సాధారణ పరిపాలన శాఖను నిర్వర్తించారు. ఆలాగే ఆప్ ఢిల్లీ రాష్ట్ర విభాగానికి కన్వీనర్‌గా కూడా ఉన్నారు. ఈశాన్య ఢిల్లీలోని బాబాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కైలాష్ గహ్లోత్.. 2015లో నజఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఢిల్లీ శాసనసభకు తొలిసారి ఎన్నికలయ్యారు. కేజ్రీవాల్ పదవీకాలంలో పరిపాలనా సంస్కరణలు, రవాణా, రెవెన్యూ, చట్టం, న్యాయం, శాసనసభ వ్యవహారాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు. సౌరభ్ భరద్వాజ్.. ఢిల్లీలోని గ్రేటర్ కైలాష్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, పర్యాటక-కళా సంస్కృతి భాషలు, పరిశ్రమలు, నీటిపారుదల, వరద నియంత్రణ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇమ్రాన్ హుస్సేన్.. ఢిల్లీ క్యాబినెట్‌లో ఆహార, పౌర సరఫరాలు, ఎన్నికల మంత్రిగా పనిచేస్తున్నారు. 2015, 2020 ఎన్నికల్లో బల్లిమారన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆప్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఐదుసార్లు సిట్టింగ్ ఎమ్మెల్యేను ఓడించి గెలుపొందారు. ముకేశ్ అహ్లావత్.. ఢిల్లీలోని సుల్తాన్‌పూర్ మజ్రా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ రాజీనామా చేయడంతో ముకేశ్ మంత్రివర్గంలో చేరారు. కాగా గత ఏప్రిల్‌లో ఆనంద్ కుమార్ ఆప్‌కు రాజీనామా చేసి ప్రభుత్వం నుంచి వైదొలిగారు. సుల్తాన్‌పూర్ మజ్రా నుంచి 2020లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన అహ్లావత్.. 48,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ హాట్ కామెంట్స్..

హైదరాబాద్, సెప్టెంబర్ 21: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటికీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి తిరుగుపయనం అయ్యారు.

# సీఎం చంద్రబాబుకు నందమూరి మోహనకృష్ణ రూ. 25 లక్షల విరాళం

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవలే భారీ వర్షాల వల్ల వరదలు వచ్చాయి. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు వాగు పొంగడంతో భారీ నష్టం వాటిలల్లింది. అయితే, ఈ వరద బాధితులకు ఇప్పటికే ఎందరో సినీ ప్రముఖులు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద వరద బాధితులకు తమ వంతు సహాయంగా నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన్ రూప నేడు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి 25 లక్షల రూపాయల విరాళం అందజేశారు.

ధోనీ రికార్డును సమం చేసిన టీమిండియా వికెట్ కీపర్..

అయితే, నందమూరి మోహనకృష్ణ ఇన్స్టిట్యూట్లో చదివే రోజుల్లో గోల్డ్ మెడలిస్ట్.. అంతేకాక నందమూరి తారక రామారావు నటించిన బ్రహ్మంగారి చరిత్ర, అనురాగ దేవత, చండశాసనుడు, నందమూరి బాలకృష్ణ నటించిన పలు సినిమాలకు, విక్టరీ వెంకటేష్ యాక్ట్ చేసిన శ్రీనివాస కళ్యాణం, అదే విధంగా తమిళ్ లో శివాని గణేషన్, ప్రభు నటించిన చరిత్ర నాయగన్, హిందీ లో ఫరూక్ షేక్ యాక్ట్ గర్వాలి బాహర్వాలి సినిమాలకు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ గానూ.. పలు సినిమాలకు నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా వ్యవహరించారు. కాగా, నందమూరి మోహన కృష్ణ, ఆయన కుమార్తె నందమూరి మోహన రూప తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 25 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడుని తామే స్వయంగా కలిసి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. రైల్వేలో3445 పోస్టులు..12 పాసైతే చాలు

ఇక, గతంలో కూడా నందమూరి మోహన్ కృష్ణ, నందమూరి మోహన్ రూప ఇదే విధంగా ఎంతో మందికి సహాయం చేయడం జరిగింది. టీటీడీ అన్నదాన ట్రస్ట్ కు విరాళాలు అందజేశారు. నందమూరి మోహన్ రూప గత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ తరఫున చాలా చురుకుగ్గా ప్రచార కార్యక్రమాల్లోనూ సైతం పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ వివాదంపై స్పందించిన రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

తిరుపతి లడ్డూ వ్యవహారంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న మతపరమైన ప్రదేశాల పవిత్రతను పరిరక్షించేలా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ శుక్రవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తిరుమలలో లడ్డూల కల్తీపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని ఏఐసీసీ సీనియర్? నేత రాసుకొచ్చారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదంపై వస్తున్న వార్తలు తనను ఆందోళన కలిగిస్తుందని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది పూజించే దేవుడు బాలాజీ అని పేర్కొన్నారు. అలాంటి ప్రసిద్ధ ఆలయంలో లడ్డూలు కల్తీ అయ్యాయన్న విషయం ప్రతి ఒక్క భక్తుడినీ బాధిస్తోందని తెలియజేశారు. దేశంలోని పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడాలని వ్యాఖ్యానించారు.

సీఎం చంద్రబాబుకు నందమూరి మోహనకృష్ణ రూ. 25 లక్షల విరాళం

రాహుల్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో.. ‘తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. బాలాజీ భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసిస్తున్న దేవుడు. ఈ సమస్య ప్రతి భక్తుడిని బాధపెడుతుంది. దీన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలోని అధికారులు మన మతపరమైన ప్రదేశాల పవిత్రతను కాపాడాలి.’ అని రాసుకొచ్చారు.

మ్యాట్రిమోనీ మోసం.. ఏకంగా 50 మంది మహిళల ట్రాప్..

ఇదిలా ఉండగ.. తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆరోపణలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారన్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం కాదు జంతువుల కొవ్వు వాడుతున్నారని ఆరోపణలు చేశారని సీఎం చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఇక, జంతువుల కొవ్వు కలిపారాన్న బాబు ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలి అని డిమాండ్ చేశారు. రేపు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాస్తామని చెప్పారు.

# 9వ సారి అమెరికా పర్యటన

”ఈరోజు నేను అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో నిర్వహించే క్వాడ్ సమ్మిట్‌కు హాజరుకావాలని, న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భవిష్యత్తు శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించడానికి ఎదురుచూస్తున్నాను. ఈ క్రమంలో మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్తున్నాను. క్వాడ్ సమ్మిట్‌లో నా సహచరులు ప్రెసిడెంట్ బైడెన్, ప్రధాన మంత్రి అల్బనీస్, ప్రైమ్ మినిస్టర్ కిషిడా సహా పలువురిని కలుస్తాను”. ప్రధానమంత్రిగా ప్రధాని మోదీ ఇప్పటివరకు 8 సార్లు అమెరికాను సందర్శించారు. ఇప్పుడు తన తొమ్మిదవ పర్యటనలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 21న డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరగనున్న క్వాడ్ లీడర్‌ల ఆరో సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆతిథ్యం ఇస్తున్నారు.

# ఏపీకి మరో అల్పపీడనం ముప్పు..

మొదటి పేజి తరువాయి



షియర్ జోన్‌తో అనుసంధానించబడి, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతం ప్రాంతాలపై నున్న శుక్రవారం నాటి ఉపరితల ఆవర్తనం శనివారం పశ్చిమ మధ్య బంగాళాఖాత ప్రాంతములో మధ్య ట్రోపోఆవరణము వరకు విస్తరించి ఉంది. మరో ఉపరితల ఆవర్తనం ఉత్తర థాయ్ లాండ్ పరిసర ప్రాంతాలపై ఏర్పడి మధ్య ట్రోపో ఆవరణం వరకు విస్తరించి ఉంది. తరువాత ఈ ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉంది. పై రెండు ఉపరితల ఆవర్తనాలు ప్రభావంతో, 23 సెప్టెంబర్ 2024 నాటికి వాయువ్య ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో .. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు తెలుసుకుందాం

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం :-**

శనివారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది ఆదివారం బీ- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది సోమవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్**

ఆదివారం బీ- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది సోమవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది

రాయలసీమ :-శనివారం, ఆదివారం బీ- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

సోమవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

# చంద్రబాబు దెబ్బకు జగన్ విలవిల లాడిపోతున్నారా?

మొదటి పేజి తరువాయి




దేశ వ్యాప్తంగా ఇటు జాతీయ మీడియాతో పాటు జాతీయ స్థాయి నేతల్లోనూ, దేశ వ్యాప్తంగానూ జగన్ పార్టీ పలుచన పాలయింది. వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా చంద్రబాబు నాయుడు వదిలిన బాణం నుంచి జగన్ ను బాగానే దెబ్బతీసిందనే చెప్పాలి. తిరుమల లడ్డూ వివాదాన్ని తానే లేపి దేశ వ్యాప్తంగా చర్చకు చంద్రబాబు తెరతీయడంతో రాజకీయంగా, పార్టీ పరంగా జగన్ విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుంది.

తిరుమల లడ్డూ వివాదం...

లక్ష కోట్ల అవినీతి చేశారన్నా జగన్ ను అందలం ఎక్కించిన ప్రజలు తిరుమల శ్రీవారి సెంటిమెంట్ తో కొట్టేసరికి సోషల్ మీడియాలో సయితం జగన్ పార్టీకి వ్యతిరేకంగా నెటిజన్లు ఫైర్ అవుతున్నారంటే ఏ స్థాయిలో తిరుమల లడ్డూల అంశం అంటుకుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇటు మిత్ర పక్షాలనే కాదు అటు అన్ని వర్గాల వారిని జగన్ కు దూరం చేసే ప్రయత్నంలో చంద్రబాబు తొలి అడుగులోనే సక్సెస్ అయ్యారంటే ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఎందుకంటే నిజం దేవుడికే తెలియాలి కానీ.. జనాల దృష్టిలో మాత్రం నాటి జగన్ ప్రభుత్వం దోషిగా మిగిలిందనే చెప్పాలి. తిరుమల బాలాజీకి దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా భక్తులున్నారు. హిందువులు ఆరాధించే దైవం కావడంతో ఈ వివాదం వారిని సెంటిమెంట్ గా జగన్ ప్రభుత్వాన్ని విలన్ గా మార్చింది.

సెంటిమెంట్ బలంగా మారి...

ఒకవైపు పార్టీ నేతలు వెళ్లిపోతున్నారు. ఆ సానుభూతి జగన్ కు దక్కేలా కనిపించడం లేదు. ఎందుకంటే ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ మారడం కంటే తిరుమల లడ్డూయే ప్రధాన టాపిక్ గా మారింది.తిరుపతి లడ్డూ వివాదంలో చంద్రబాబు నాయుడు చాలా పకడ్బందీగా పీకల్లోతుల్లో వైసీపీ కూరుకుపోయేలా చేయగలిగారు. చంద్రబాబు నాయుడు అంటే ఏందో యువకుడైన జగన్ తొలి సారి కంగారు పడాల్సి వచ్చింది. అందుకే ఆయన మీడియా సమావేశంలో ఇది ధర్మమేనా? న్యాయమేనా? అంటూ ప్రశ్నించడం చూస్తుంటే జగన్ దైన్య స్థితి ఏంటో చెప్పకనే తెలుస్తోంది. వైసీపీనేతల్లో కూడా ఇది ఒక చర్చనీయాంశంగా మారింది. మనోడు తప్పు చేశారా? అన్న అనుమానాన్ని అయితే అందరిలోనూ రేకెత్తించగలిగి చంద్రబాబు జగన్ పార్టీని చావు దెబ్బ కొట్టారు.

**షాక్ ట్రీట్ మెంట్‌తో...**

తిరుమల లడ్డూల వివాదం నుంచి తేరుకోవడానికి జగన్ కు చాలా సమయం పట్టే అవకాశముంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కూడా జగన్ అవసరం లేదు. చంద్రబాబుతో పొత్తు ఉంది. అంతే కాదు చంద్రబాబు మద్దతు కూడా ఆ పార్టీకి అవసరం. అందుకే అది కూడా జగన్ కు పరోక్షంగా అయినా సహకరించే అవకాశం లేదు. టీటీడీ బోర్డులో తన బంధువులను, తన సామాజికవర్గానికి చెందిన వారినే నియమించి జగన్ పెద్ద తప్పు చేశారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. అలాగే అధికారులు కూడా అదే సామాజికవర్గం కావడంతో జగన్ కు తిరుమల లడ్డూల వ్యవహారం శిరోభారంగా మారనుంది. ప్రజల బలమైన సెంటిమెంట్ కావడం, అవినీతి కంటే క్షమించరాని నేరంగా భావిస్తుండటం వల్లనే జగన్ లో బెరుకు కనిపిస్తుంది. జగన్ ఎన్నడూ లేనిది బేలగా కనిపించడం చూస్తే చంద్రబాబు ఇచ్చిన షాక్ ట్రీట్‌మెంట్ నుంచి కోలుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. భవిష్యత్ లో ఏం జరుగుతుందన్నది మాత్రం ఇప్పుడే చెప్పలేం.

# పవన్ చెంతకు నేతలు ఎందుకు చేరుతున్నారో తెలుసా?

మొదటి పేజి తరువాయి




ఐదేళ్ల పాటు అండగా నిలుస్తారన్న ఏకైక నమ్మకంతో వారు జెండాను మార్చేస్తున్నారు.

టీడీపీలో చేరడానికి...

కూటమి ప్రభుత్వంలో మిగిలిన రెండు పార్టీల వైపు పెద్దగా వైసీపీ నేతలు చూడటం లేదు. తెలుగుదేశం పార్టీ నేతలతో ఇప్పటికే ఫుల్లయిపోయింది. ఆ పార్టీలోనే నేతలు ఎక్కువయ్యారు. ప్రతి నియోజకవర్గంలో ఇన్‌ఛార్జులతో పాటు నేతలు కూడా ఉండటంతో పాటు ఒక బలమైన సామాజికవర్గం డామినేషన్ నేతల చేరికకు తలుపులు వేస్తుందని చెబుతున్నారు. వైసీపీలో బలమైన సామాజికవర్గాన్ని ఎలా తట్టుకోలేకపోయామో? అదే పరిస్థితి టీడీపీలో కూడా ఉండటంతో ఆ పార్టీలో చేరేందుకు నేతలు కొంత జంకే పరిస్థితి కనిపిస్తుంది. టీడీపీలో చేరినా పెద్దగా ప్రయోజనం ఉండదని, పదవులు, టిక్కెట్ల విషయంలో నమ్మకం లేదని నేతలు దూరంగా ఉన్నారన్నది అర్థమవుతుంది.

బీజేపీలో చేరామంటే?


కూటమిలో ఇంకో పార్టీ భారతీయ జనతా పార్టీ. బీజేపీ సిద్ధాంతాల పేరుతో నడుస్తుంది. ఇక్కడ టిక్కెట్ల కేటాయింపు జరగదు. ఎవరికీ పెద్దగా గుర్తింపు కూడా ఉండదు. కేంద్ర నాయకత్వం నిర్ణయం మేరకే టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. గత ఎన్నికల్లో పెద్ద పెద్ద నేతలకే టిక్కెట్లు దక్కలేదు. మంత్రివర్గంలోనూ తాము ఊహించని లీడర్లను కేంద్ర నాయకత్వం పక్కన పెట్టింది. అలాంటి చోటికి తాము వెళ్లి జెండా పట్టుకు తిరిగినా రాజకీయ ప్రయోజనం ఉండదన్న అభిప్రాయం నేతల్లో వ్యక్తమవుతుంది. వరదాపురం సూరి లాంటి నేతలకే టిక్కెట్ దక్కలేదు. సుజనాచౌదరి లాంటి నేతలకు కేబినెట్ లో చోటు దక్కలేదు. అక్కడకు వెళ్లడం వృధా ప్రయాస అన్న అభిప్రాయం నేతల్లో వ్యక్తమవుతుంది.

**గాజు గ్లాస్ అయితే...?**

ఇక జనసేన ఒక్కటే అన్నింటికీ అనువైన పార్టీగా కనపడుతుంది. పవన్ పెద్దగా ప్రజల్లోకి రారు. నియోజకవర్గాల్లో తామే నేతలుగా పెత్తనం చేయవచ్చు. దీంతో పాటు వచ్చే ఎన్నికల్లో పవన్ సాయంతో టిక్కెట్ ను కూడా సులువుగానే తెచ్చుకోవచ్చు. అంతే కాకుండా నియోజకవర్గాల సంఖ్య కూడా వచ్చే ఎన్నికల నాటికి పెరుగుతుంది. మనకు ఎక్కడో చోట అవకాశం లభిస్తుంది. బలమైన కాపు సామాజికవర్గం తో పాటు పవన్ అభిమానులు, మెగా కుటుంబం ఫ్యాన్స్ తమకు అనుకూలంగా మారి గెలుపు అవకాశాలను సులువుగా మారుస్తాయి. దీంతో పాటు ఏ కోణంలో చూసినా జనసేన ది బెస్ట్ పార్టీగా భావించి అందులోకి నేతలు వస్తున్నారు. రానున్న కాలంలో మరింత మంది నేతలు వచ్చే అవకాశముంది.

# ఢిల్లీ కొత్త సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఆతిశీ ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆమెతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు.

**లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆప్ ఎమ్మెల్యేలు ఆతిశీని సీఎంగా ఎన్నుకున్నారు. దీంతో దేశ చరిత్రలో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన 17వ మహిళగా ఆతిశీ నిలిచారు. అత్యంత పిన్న వయసులోనే ఢిల్లీ ముఖ్యమంత్రిగా చేపట్టనున్న మహిళగా కూడా ఆతిశీ నిలిచారు. ఆతిశీతోపాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోట్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వీరంతా అరవింద్ కేజ్రీవాల్‌ను కలిశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేజ్రీవాల్ హాజరయ్యారు. కాగా, ఢిల్లీకి 15 ఏళ్ల పాటు వరుసగా షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1998 నుంచి 2013 వరకు మూడు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి ఆప్ గద్దెనెక్కింది. జాతీయ రాజకీయాల్లోకి రాక ముందు 1998లో సుష్మా స్వరాజ్ కేవలం 52 రోజుల పాటు సేవలందించారు. షీలాదీక్షిత్ సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికి ఆమె వయసు 60 ఏళ్లు. సుష్మాస్వరాజ్ 46 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆతిశీ మాత్రం 43 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అతి తక్కువ వయసులోనే ఈ పగ్గాలు అందుకున్నారు. అదే సమయంలో ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్ మినహా ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎంలు లేరు. దీంతో మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎంగా ఆతిశీ వ్యవహరిస్తున్నారు. కాగా, ఆతిశీ 1981 జూన్ 8న జన్మించారు. ఆమె పేరు మధ్యలో మార్లేనా అనే పేరు చేర్చడం వెనుక ఓ ఆసక్తికర అంశం ఉంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి ప్రొఫెసర్లు. వారు కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లలోని కొన్ని భాగాలను కలిపి మార్లేనా అనే పేరును చేర్చారు. 2018 ఎన్నికల ముందు నుంచీ ఆతిశీ తన ఇంటి పేరును వాడటం మానేశారు. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్ ఉన్నత విద్యావంతుల కుటుంబానికి చెందినవారు. 2013లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆమె.. అంచెలంచెలుగా ఎదిగారు. మనిష్ సిసోడియావిద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించి, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీలో ఫైర్ బ్రాండ్ గా ఎదిగారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. ఢిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలీవాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఢిల్లీ కేబినెట్ లో ఏకైక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా, ముఖ్యమంత్రి పదవి చేపట్టి దశాబ్ద కాలంలోనే తిరుగులేని నేతగా నిరూపించుకున్నారు.

# న్యాయ వ్యవస్థపైనే ఆరోపణలా?

గతంలో వేసిన పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిథాల్‌ల ధర్మాసనం తాజాగా విచారించింది. అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) ఎస్వీ రాజును ఉద్దేశించి ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ‘మిస్టర్ రాజు.. ఏం ఆధారాలున్నాయని బెంగాల్‌లోని అన్ని కోర్టుల్లోనూ ప్రతికూల వాతావరణం ఉందని చెబుతున్నారు.. మీ అధికారులు (సీబీఐ) ఆ రాష్ట్రాన్ని ఇష్టపడకపోవచ్చు అంతమాత్రాన అక్కడ న్యాయవ్యవస్థ సరిగ్గా పనిచేయడం లేదంటారా..? సీబీఐ లాంటి కేంద్ర సంస్థలు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. బెంగాల్ కేసులను బదిలీ చేస్తే కోర్టులే శత్రువులని ధ్రువీకరించినట్లవుతుంది. పిటిషన్‌ను ఉపసంహరించుకోండి..’ అని తేల్చి చెప్పింది. దీనిపై ఏఎస్‌జీ స్పందిస్తూ.. పిటిషన్‌లో కొన్ని లోపాలున్నట్లు అంగీకరించారు. అలాగే కోర్టు అనుమతితో పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

# టీటీడీ కీలక నిర్ణయం.. మూడు రోజులు మహా శాంతి యాగం

కల్తీ నెయ్యి వాడిన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన టీటీడీ ఆ క్రతువులో భాగంగా తొలుత మహా శాంతియాగాన్ని నిర్వహించాలని శనివారం నిర్ణయించింది. మూడు రోజులపాటు ఈ క్రతువు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు శాంతియాగాన్ని జరపనున్నారు. వేదపండితులు, రుత్వికుల నడుమ శ్రీ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తారు.. తిరుమల శ్రీవారి వారి లడ్డూలో వాడకూడని పదార్థాలను వినియోగించిన నేపథ్యంలో లడ్డూలు తయారు చేసే పోటుతో పాటు, నెయ్యి భద్రపరిచిన ప్రదేశాలను సంప్రోక్షణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ ఈవో, అధికారులతో శుక్రవారం రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి ముందు.. గత వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు,

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జీలుగుమిల్లి సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి రాజవరం గ్రామంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జీలుగుమిల్లి మండలం పి రాజవరం గ్రామంలో శుక్రవారం ప్రారంభించగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. గ్రామంలోని పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు , దాదాపు 30 లక్షల రూపాయల వ్యయంతో సి సి రోడ్లు డ్రైనేజీ ప్రారంభించారు ప్రజల నుండి పలు వినతులను స్వీకరించారు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు ఏవైనా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23న చలో హైదరాబాద్ : కెవిపిఎస్

### గోడ పత్రికలను విడుదల చేసిన కెవిపిఎస్ నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చినట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ శ్యాంసుందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో కెవిపిఎస్ నాయకుల తో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు అజయ్ రాజు విజయ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని ఆరోపించారు. 10,వ, తరగతి లోపు సంక్షేమ విద్యార్థులకు మెస్ ఛార్జీలు నెలకు.900 దీంతో రోజుకు ?30 తో ఉదయం టిఫిన్ మధ్యాహ్నం రాత్రి భోజనం ఏ విధంగా సాధ్యపడుతుందని విమర్శించారు. కాస్మోటిక్ చార్జీలు ఒక విద్యార్థికి నెలకు పురుషులకు 62 బాలికలకు 100 రూపాయలు. ఇవ్వడంతో సబ్బు నూనె పేస్టులకు ఏ విధంగా సరిపోతాయని దుయ్యబట్టారు. ప్రతి నెలలో ఒకసారి హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహించాలని. అద్దె భవనల్లో కొనసాగుతున్న హాస్టల్లకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నెలకు కనీసం మెస్ ఫీజులు 900.నుంచి 2500/-వరకు. కళాశాల హాస్టల్ విద్యార్థులకు 1100/-నుండి 3000.వరకు. కాస్మోటిక్ చార్జీలు బాలురకు 300 బాలికలకు 500 చొప్పున నెలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఇటీవల హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ అయ్యి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రతి హాస్టల్ కు ప్రభుత్వం ట్యూటర్లను నియమించి విద్యార్థులకు ట్యూషన్స్ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అరుణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 13 రోజులుగా విశిష్టమైన భక్తిశ్రద్ధల తో కైలాష్ హిల్స్ గణేష్ నిమజ్జన ఉత్సవం

### ముఖ్యఅతిథిగా: కాంగ్రెస్ నాయకులు దరువు అంజన్న





కుతుబుల్లాపూర్, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని 13 రోజులుగా విశిష్టమైన భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న కైలాస్ హిల్స్ యూత్ అసోసియేషన్ గణనాథుడు అంగరంగ వైభవంగా నిమజ్జనానికి బయలుదేరిన సందర్భంలో లడ్డూ వేలం పాటకు విపరీతమైన పోటీ జరిగింది ఈ వేలంపాటలో శంకర్ పటేల్ గత ఏడాది మరియు ఈ ఏడాది లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు దరువు అంజన్న, సీనియర్ జర్నలిస్ట్ ప్రజా జ్యోతి ఇన్చార్జ్ బాలరాజు మాట్లాడుతూ, కైలాస్ హిల్స్ యూత్ అసోసియేషన్ ఇంత భక్తి శ్రద్ధలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు, వందలాదిగా తరలివచ్చిన మహిళా మణులు తమ నృత్యాలతో భక్తిశ్రద్ధలతో నిమజ్జన ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు సీనియర్ పాత్రికేయులు బాలరాజు పటేల్, బి ఆర్ ఎస్ నాయకులు లక్ష్మణ్, శ్రీశైలం, సాయిరాజ్ ధనుంజయ, రమేష్,రవీందర్, ఆనంద్. తదితరులు పాల్గొన్నారు

## భారీ అన్న సమారాధన

### యర్రవరం బెల్లం మార్కెట్ వినాయకుని ఆలయం వద్ద జరిగినది



ఏలేశ్వరం,సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం వినాయకుడి గుడి వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దూప దీప నైవేద్యాలతో విశేష పూజలు అందుకున్న గణనాధుడుని నిమజ్జనం అనంతరం లక్ష్మి గణపతి దిగుమతి వర్తకులు సేవా సంఘము ఆధ్వర్యంలో శనివారం. సుమారు 4000 మందికి బెల్లం మార్కెట్ కమిటీ సభ్యులు సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేసారు. యర్రవరం,కొత్త యర్రవరంగ్రామాలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఈ అన్న ప్రసాదం కార్యక్రమంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అసౌకర్యం కలుగకుండా తగుఏర్పాట్లు చేపట్టారు.



## ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజులలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది...





నార్పల సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయగలము అనే నమ్మకాన్ని కల్పించింది వందరోజుల పాలనకే కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మెలువల్ల వైకాపా నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు పెండ్యాల శ్రీలత జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ ఉమెన్ కో-ఆర్డినేటర్.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు వెళ్తూ 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వంద రోజులలో ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలవద్దకే వెళ్లి వివరించేవిధంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని 41వ డివిజన్ జనశక్తి నగర్ లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించాలానే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ముందుకు వెళ్తుందని ఇందులో భాగంగానే గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పంచాయతీ వ్యవస్థలలో సమూలమైన మార్పులు చేసి కేంద్రం నుంచి పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు తెచ్చి పంచాయతీ వ్యవస్థను బలపరిచి సర్పంచులకు గుర్తింపు తెచ్చారని కూటమి ప్రభుత్వం వృద్ధాప్య వితంతు దివ్యాంగుల పెన్షన్లను ఏకకాలంలో పెంచి అందించామని నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని విజయవాడలో వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యల వల్ల అనేక మంది ప్రాణాలను రక్షించి, వరదల అనంతరం నగరాన్ని త్వరగా గత స్థితికి తీసుకు వచ్చామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గర్జనపూడిలో ప్రజా వేదిక

### 100 రోజుల పాలన విజయానికి సూచనగా



ప్రతివాడు,సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలు మేరకు ఇది మంచి ప్రభుత్వం పేరిట నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజుల పాటు అధికారులు ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి లో నిర్వహించిన "ప్రజా వేదిక " కార్యక్రమం లో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పాల్గొనడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలన విజయానికి సూచన గా మొక్కలు నాటారు. ఎన్ డి ఏ శ్రేణులు, అధికారులతో కలిసి కర పత్రాలు విడుదల చేశారు. అనంతరం ఎన్ డి ఏ ప్రభుత్వం వంద రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు.. స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొంటాం అని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎన్ డి ఏ శ్రేణులు, అధికారులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



## ఐదేళ్లు అరాచక పాలన చూశాం

-ఇది మంచి ప్రభుత్వం ప్రజాపాలనకు 'వంద 'నాలు

-ఇక సుపరిపాలనే కూటమి పాలనపై సర్వత్రా హర్షాతిరేకాలు : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఐదేళ్ల పాటూ అరాచక పాలన చూసి విసుగు చెందాం, రానున్న ఐదేళ్లు సుపరిపాలన చూస్తారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. వంద రోజుల కూటమి పాలనలో చేకూరిన లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకుగాను సీఎం చంద్రబాబు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను ఇంటింటికీ వెళ్లి అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు ప్రజలకు మంచి పాలన అంది స్తున్నారన్నారు. నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కోట్లు రూపాయలు నిధులు మంజూరుచేసారన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని, ఎన్నికల హామీలు నెరవేరుస్తామన్నారు. గత టీడీపీ హయాంలో ఏనుగుగడ్డవాగు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే, పనులు చేయకుండా వాటిని వైసీపీ క్యాన్సిల్ చేసిందన్నారు. గ్రామాలు ముంపుకు గురికాకుండా ఏనుగుగడ్డ వాగుకు శాశ్విత పరిష్కారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అక్కడ పరిశీలించిన సందర్భంలో గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని మెజార్టీని కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చారన్నారు. వారి స్ఫూర్తితో చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి వేగంగా చేస్తూ వంద రోజుల పాలనలోనే ప్రజల మన్నన పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొని ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పింఛన్లు పెంచి ఇంటింటికీ వెళ్లి అందిస్తున్నట్లు తెలి పారు. ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతా లు ఇవ్వడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీచేయనున్నట్లు ప్రకటించారన్నారు.



## డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని, ఎస్.కె అమ్రిన్ ను అభినందించిన భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్




ఎటపాక సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి. ఆగస్టు 31న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో 74 కేజీల విభాగంలో భద్రాచలం సిటీ స్టైల్ జమ్ కు చెందిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కాంస్య పతకం సాధించడం జరిగింది. ఆగస్టు 7వ తేదీన రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలలో ఎస్.కె.అమ్రిన్ బంగారు పతకం సాధించింది. ఈ పతకాలు సాధించిన ఇద్దరిని, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ అభినందించడం జరిగింది. ఎస్.కె.అమ్రిన్ గతంలో జిల్లాస్థాయి జావలిన్ త్రో లో,15 పతకాలు మరియు రాష్ట్రస్థాయిలో 8 పతకాలు సాధించడం జరిగింది. వచ్చే నెల అక్టోబర్ 19 20 తారీకులలో గుంటూరులో జరిగే జాతీయస్థాయి జావలిన్ త్రో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో వచ్చిన కాన్స్టేబులల్స్ కి ప్రధమ చికిత్స చేసినందుకు డాక్టర్ ని కూడా ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు శరీర దారుఢ్యాన్ని ఇవ్వడమే కాకుండా, మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సోదర భావాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను పట్టణంలోని,ప్రముఖులు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించారు.

## జిల్లా పోలీస్ అధికారులందరు రోడ్ ఆక్సిడెంట్ లపైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఆక్సిడెంట్ లు జరగకుండా, జాగ్రతలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పి కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా ఎస్పి కార్యాలయంలో కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పి ముందుగా జిల్లా నమోదు అయిన కేసుల వివరాలను మరియు పెండింగ్ కేసుల అడిగి తెలుసుకున్నారు . ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసులను డిఎస్పి మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన మైయు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సిసిటివి ల ఏర్పాటు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ డ్రైవ్ చెకింగ్, మట్కా ,జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా ఎన్ఫోర్మెంట్ వర్క్ పెంచాలని, ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగకుండా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, 5 పద్దతిని ప్రతి పోలీస్ స్టేషన్ లో పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదు అని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ లోని ప్రతి యొక్క ఫంక్షన్వెర్టికల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపినారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి గారు తెలిపినారు.పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, మహిళలపైనా జరుగుతున్నా నేరాలు, ఎస్సి,ఎస్టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పి తెలిపినారు..ఇట్టి కార్యక్రమం లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ,తాండూర్, పరిగి మరియు వికారాబాద్ డిఎస్పి ,జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.



## పేదలకు మేలు చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యం..!!

### తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేబయ్యని మనోహర్ రెడ్డి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిది, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : తాండూరు టౌన్ ఇందిరమ్మ కాలనీలో 20 లక్షలతో సైడ్ డ్రైన్ పనులకు శ్రీకారం.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వైట్ వాష్ ప్రారంభం. కాలనీలో అన్ని బ్లాక్ లకు పూర్తిగా కలరింగ్ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది.ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ...ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, గత ప్రభుత్వంలో రాజీవ్ స్వగృహ ఇందిరమ్మ కాలనీలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళకు కనీసం సున్నాలు కూడా వేయలేని ఘనత గత ప్రభుత్వానిదేనని గతంలో పేదాలకు ఇళ్ళు కట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని అన్నారు..... దశల వారీగా రాజీవ్ స్వగృహ ఇందిరమ్మ కాలనీలను పూర్తి స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు నిర్మాణం చేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ వెంకన్న గౌడ్, పార్టీ అధ్యక్షులు హాబీబ్ లాల తో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బొర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో సర్కిల్ గేమ్స్ ఫెడరేషన్స్ ఆటల పోటీలు

-పాల్గొన్న 300 మంది విద్యార్థులు

-ఆటల పోటీలను ప్రారంభించిన ఉన్నతాధికారులు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బొర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో శనివారం నుంచి మండల స్థాయిలో సర్కిల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు ఈ ఆటల పోటీలు కార్యక్రమాన్ని మండల ఎంఇఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ప్రారంభించారు మండలంలోని పలు యాజమాన్య పాఠశాలలు నుంచి 300 మంది విద్యార్థులు వివిధ రకాల స్పోర్ట్స్ అండ్ గ్రేమ్స్ లో పాల్గొంటున్నారని పి డి ధర్మరాజు తెలిపారు ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులను ఈ నెల 23,24 తేదీల్లో జరిగే రంపచోడవరం డివిజన్ స్థాయి ఆటల పోటీలకు పంపడం జరుగుతుందని పీడీ ధర్మరాజు తెలియజేశారు ఈకార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# హక్కులకై పోరాడుదాం

## తెలంగాణ ఉద్యమకారులఫోరం అధ్వర్యంలో గారికీ జమ్మికుంట మండల కేంద్రంలో వినతిపత్రం.




హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం పక్షాన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వంగా చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అనేక వర్గాలకు పెద్దపీట వేస్తుందని., అలాగే తెలంగాణ ఉద్యమకారుకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఎక్కటి సంజీవరెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుకాల విరేషలింగం, ఊకంటి మల్లాచారి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు జవ్వాజి కుమార్(జే.కె), కొమ్ము అశోక్, అన్నం ప్రవీణ్, దబ్బుట రాజు, ఆకుల రాజేందర్, మల్లేష్, మూడెడ్ల కుమార్, కంది దిలీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజిగిరి శ్రీకాంత్, మద్దూరి శంకరయ్య, వాసాల రామస్వామి, రాం చంద్రమౌళి, రజినికాంత్, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన పదవ తరగతి మిత్ర బృందం

చొప్పదండి,**సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల మహేందర్ గత కొన్ని రోజులు క్రితం ప్రమాదశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మహేందర్ తో కలిసి చదువుకున్న పదవ తరగతి మిత్రులు అందరు కలిసి 50,500/- రూపాయలను మహేందర్ కూతురు పేరు మీద పిక్స్ డిపాజిట్ చెయ్యడం చేశారు.కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్ లు కొలపాక ప్రశాంత్,చీకట్ల అర్జున్, మిత్రులు ఉదయ్ శ్రీకాంత్ శివరాజ్ లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య



కోట్ పల్లి **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** భార్య కాపురానికి రాలేదని భర్త ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన కోట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కోట్ పల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ప్రకారం... మోతుకుపల్లి గ్రామానికి చెందిన బేగరి నరసింహులు (42), మృతుని భార్య హేమలత తో కొంతకాలం క్రితం వివాహం జరిగింది. గత కొంతకాలం సంసార సాగరం సాఫీగా సాగింది. ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ రావడంతో భార్య హేమలత వారి పుట్టింటికి వెళ్ళింది. ఏమాత్రం భర్త వద్దకు రాకపోగా మనస్థాపానికి గురైన భర్త నర్సింలు శుక్రవారం సాయంత్రం తన ఇంట్లో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని తమ్ముడు ఆనందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# బాపూజీ... ఇదే మా నివాళి!!.



పటాన్చెరువు నియోజకవర్గం, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఆయనకు నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన తొలిదశ ఉద్యమాన్ని ఆయన ముందుండి నడిపించారని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమంలోనూ తన వంతు కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో వంగరి అశోక్ , గూడెం మధు , విజయ్ , అఫజల్ , కంకర శ్రీను , రమేష్ , సునీల్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ

## దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి,మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు తెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహనకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కేసీఆర్ జయశంకర్ లతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్,డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, హసన్‌పర్తి మండల నాయకలు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన శ్వేత

పటాన్ చెరువు నియోజకవర్గం, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**నీలం మధును కలిసిన మహిళా కమిషన్ సభ్యురాలి గా రేవంత్ రెడ్డి గారిచే ప్రకటించబడిన చాకలి ఐలమ్మ మునిమనుమరాలు శ్వేత, కుటుంబసభ్యులు.. ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములుగా మహనీయుల వారసులను చేసిన ఘనత రేవంత్ రెడ్డి గారిదే ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు.. మహనీయులను,ఉద్యమకారులను గౌరవించుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్: నీలం మధు ముదిరాజ్.. మూడు సంవత్సరాల క్రితం నీలం మధు ఆధ్వర్యంలో చిట్కుల్ లో ఐలమ్మ మునిమనుమారాలు చేతుల మీదుగా ప్రారంభింపబడిన, రాష్ట్రంలోనే ఎత్తైన ఐలమ్మ కాంస్య విగ్రహనికి పూలమాల వేసి అక్కడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నీలం మధు మరియు శ్వేత..

### శ్వేతను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..

### తనను మహిళా కమిషన్ సభ్యురాలిగా ప్రకటించినందుకు సిఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు శ్వేత తెలిపారు

తెలంగాణ ఉక్కు మహిళ చాకలి ఐలమ్మ మునిమనమరాలు మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రకటించబడిన శ్వేత మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజును చిట్కుల్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు సంవత్సరాల క్రితం చిట్కుల్ గ్రామంలో రాష్ట్రంలోనె అతిపెద్ద చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి చాకలి ఐలమ్మ వారసత్వాన్ని భావితరాలకు తెలిసేలా చేసిన నాయకుడు నీలం మధు అని ఆమె స్పష్టం చేశారు. ఆ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా హాజరై వేలాది జనం సమక్షంలో విగ్రహాన్ని తన కూతురి చేతుల మీదుగా ప్రారంభించడం తన జీవితంలో మర్చిపోలేని ఘటనని తెలిపారు. మొదటగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించి చాకలి ఐలమ్మ కుటుంబ వారసురాలిగా తనకు గుర్తింపుని ఇచ్చారని కొనియాడారు.



### అనంతరం నీలం మధు మాట్లాడుతూ

ప్రజా ప్రభుత్వంలో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంతోపాటు ఆమె మునిమనుమరాలు శ్వేతకి మహిళా కమిషన్ సభ్యురాలుగా అవకాశం ఇవ్వడం పట్ల నీలం మధు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహనీయుల కుటుంబీకులను భాగస్వామ్యం చేయడం మంచి పరిణామం అన్నారు, తెలంగాణ ఉద్యమకారులకు మహనీయుల కుటుంబాలను గుర్తిస్తూ పదవుల్లో పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్,చాకలి వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్థన్ రెడ్డి,వి నారాయణరెడ్డి, వెంకటేశ్, మురళీ, ఆంజనేయులు, చాకలి సత్యా నారాయణ,చాకలి కృష్ణ,చాకలి నర్సింలు,చాకలి సురేష్, రజక సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# తుంగభద్ర డ్రైనేజీ లో పడి మహిళ మృతి.



పొన్నూరు **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం డివిసి కాలనీకి చెందిన మతిస్థిమితం లేని మహిళ శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు తుంగభద్ర డ్రైనేజీలో పడి మృతి చెందింది. భర్త మేకల తిమోతి కథనం ప్రకారం భార్య మేకల సమాధానం(38) గత కొంతకాలంగా మతిస్థిమితం లేదని తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి కనబడకపోవడంతో చుట్టుప్రక్కల విచారించానని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం తుంగభద్ర డ్రైనేజీ కాలువలో మృతదేహం ఉందని స్థానికులు తలుపుగా వెళ్లి తన భార్య సమాధానం గా గుర్తించానని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భర్త తిమోతి ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డిప్యూటీ సీఎంతో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య భేటీ.



పొన్నూరు **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య భేటీ అయ్యారు. ఈనెల లో జనసేన పార్టీలో రోశయ్య చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఆయన వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. కాగా, 2019లో వైసిపి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నూరు నుంచి గెలిచిన రోశయ్య 2024లో వైసిపి పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి కూటమి అభ్యర్థి ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇటీవలే వైసీపీ కి రాజీనామా చేశారు.

# తీర ప్రాంతన్ని పరిరక్షించులి కుందాం



రేపల్లె **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**అంతర్జాతీయ తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా, నిజాంపట్నం హార్బర్సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకార సంక్షేమ సమితి మరియు ఇన్ కాయిస్ సమస్త ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండర్ శివ బాలు ముఖ్య అతిథిగా పాల్గొని తీర ప్రాంతాన్ని కలుషితం కాకుండా చూసుకోవాలని తద్వారా వాతావరణాన్ని పరిరక్షించిన వాళ్ళమవుతామని అన్నారు. మండల మత్స్యశాఖ అధికారి సాయి సందీప్ మాట్లాడుతూ పంచభూతాలలో ముఖ్యమైన భూమి, నీరు, గాలిని కలుషితం చేసి వాటిని నిజంగానే భూతాలుగా మారుస్తున్నారని దీన్ని ప్రతి ఒక్కరూ గమనించి సముద్ర తీర ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి సముద్ర తీర ప్రాంత వాతావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కళ్ళు కృషి చేయాలని అన్నారు. మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ సముద్ర తీర పరిరక్షణకు సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని దేశమంతా జరిపిస్తున్న మన ప్రధానిమోడీ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తదుపరి మెరైన్ పోలీస్ సిబ్బంది, కోస్ట్ గార్డ్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకార సహకార సంక్షేమ సమితి సభ్యులు జిల్లా ఇన్చార్జ్ మోపిదేవి శ్రీనివాసరావు, బీచ్ ఇంచార్జ్ కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ రావు, నిజాంపట్నం వికాస్ పబ్లిక్ స్కూల్ మరియు ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు , సమరసత ఫౌండేషన్ మండల అధ్యక్షులు అక్కల సుబ్బారెడ్డి, మరికొన్ని స్వచ్ఛంద సంస్థల వారు సాగర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను స్వీకరించి స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే తీర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమం



బాపట్ల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** అంతర్జాతీయ తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో స్వచ్ఛ హీ సేవ , స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ మరియు ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్ కాయిస్ )సంస్థల ఆధ్వర్యంలో సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొ. డి నిరంజన్ బాబు మాట్లాడుతూ తీరంలో వ్యర్థాలు పేరుకుపోయి సాగర గర్భంలో కి ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు భారీగా చేరి మత్స్య సంపద తగ్గిపోతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట సైంటిస్ట్ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ తీవ్ర జల కాలుష్యం వల్ల సముద్రంలో జీవన వైవిధ్యం దెబ్బతిని అరుదైన జీవరాసులు అంతరించి పోతున్నాయని తెలిపారు . సూక్ష్మమైన ప్లాస్టిక్ వ్యర్థాలను చేపలు తినటం వలన ఆ చేపలను ప్రజానీకం ఉపయోగించటం వలన ప్రాణాంతకరమైన క్యాన్సర్ వంటి వ్యాధుల భారీ న పడవచ్చునని తెలిపారు .కావున తీరాన్ని స్వచ్ఛంగా ఉంచి కాలుష్యాన్ని నివారించడం ద్వారా సాగరంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బీచ్ లో శ్రమదానం చేసి వ్యర్థాలను తొలగించారు. శ్రమదానంలో పాల్గొనిన విద్యార్థులకు సంస్థ ద్వారా ప్రశంసా పత్రాలను అందజేసినారు. ఈ కార్యక్రమమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు , అధ్యాపకులు షేక్ ఇస్మాయిల్ ఖాన్ , మెరైన్ పోలీసులు , ప్రజలు పాల్గొనినారు. ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల.

# ఉచిత కంటి వైద్య శిబిరం



రేపల్లె **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** సర్వేంద్రియానం నయనం ప్రకారం అని తులసి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు రెడ్డి శంకర్ అన్నారు. శనివారం స్థానిక సిద్ధి విఘ్నేశ్వర దేవాలయం ఆవరణలో రేపల్లె ఫోకస్ కంటి వైద్య శిబిరం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ భూశిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేపడతాయి అన్నారు తక్కువ ఖర్చుకు కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు అనేకమంది ఈ శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరక రాధాకృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చి సూపర్ సిక్స్ పథకాలను తొందర్లోనే అమలు చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం

## గండేపల్లి మండలం మురారి లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ .స్వచ్ఛత ఈ సేవ పక్ష ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, గండేపల్లి, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అతిదిగా పాల్గొన్నారు. స్వచ్ఛత ఈ సేవ పక్ష ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడా అని వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేయడమే కాకుండా హామీ ఇచ్చిన మేరకు మూడు వేలతో కలసి ఏడు వేల రూపాయలను మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామని తెలిపారు.అంతే కాకుండా ఒకటవ తేదీ సెలవు వస్తుందని లబ్దిదారులు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ముందు నెల 30వ తారీఖునే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అయిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి 16 వేల టీచర్ పోస్టులకు భర్తీ చేస్తున్నారని వివరించారు.చంద్రబాబునాయుడు,పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎమ్మెల్యే లు అంతా ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్ధంగా వున్నామని తెలిపారు . దీపావళికి ఉచిత సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని తొందరలోనే స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు నూతన బస్సులు కొనుగోలు చేస్తున్నామని సంక్రాంతికి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, కోర్పు సాయి తేజ, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, అడబాల భాస్కరరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, గండేపల్లి ఎమ్మార్వో, ఎండిఓ, ఎస్సై, దారా ఏసురత్నం, ఉపాధి సిబ్బంది, ఇంజనీర్లు, అన్ని శాఖల అధికారులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్కు అంతరాయం



రేపల్లె **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** ఈనెల 22.09.2024 ఉదయం 8:00 గంటల నుండి 11:00 గంటల వరకు రేపల్లె నందు మరమ్మత్తులు కారణంగా రేపల్లె పట్టణం, రేపల్లె రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డిప్యూటీ ఇ ఇ టి శ్రీనివాసరావు తెలియజేశారు

# వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త మృతి



నార్పల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** సింగనమల గార్లదిన్నె మండలం తలగాసిపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్త సుబ్బారాయుడు అనారోగ్యంతో , మృతి చెందారు. విషయం తెలుసుకున్న అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి నాయకులతో కలసి భౌతికకాయనికి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన
# నిజాంపట్నం ఎస్ఐ కే. తిరుపతిరావు



రేపల్లె **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు రాత్రి నిజాం పట్నం మండల పరిధిల బావాజీ పాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిజాంపట్నం ఎస్ ఐ కే తిరుపతిరావుగారు మాట్లాడుతూ నిజాం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు...

## జగ్గంపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో జాబ్ మేళా



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**కాకినాడ జిల్లా జగ్గంపేట – గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యం లో జాబ్ మేళా నిర్వహించబడింది, సుమారు 115 మంది పాల్గొనగా 46 మందికి ఉపాధి కల్పించారు. అలాగే వరుణ్ మోటార్స్, కియా మోటార్స్, అపోలో ఫార్మసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్, పేటీఎం ,మరియు ఎల్ఐసి ఆఫ్ ఇండియా వంటి కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీనివాస్, కాలేజీ ప్రిన్సిపాల్ సి హెచ్ బాలరాజు మరియు జిల్లా నైపుణ్యయాభివృద్ధి అధికారి దండెం హరిశేషు, స్కిల్ డెవలప్మెంట్ స్టాఫ్ మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నుండి అక్రమంగా కల్ప రవాణా





హాసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**హాసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం దేవన్నపేటలో ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలం నుండి కొంతమంది వ్యక్తులు చెట్లను కోసి ట్రాక్టర్లలో తీసుకువెళ్తున్నారని మాజీ ఎంపిటిసి సీపతి మల్లేష్ తెలిపారు అసలు వీరికి ఎవరు చెట్లను కోసుకోవాలని పర్మిషన్ ఇచ్చారు ప్రభుత్వానికి సంబంధించిన చెట్లను నరికి అక్రమంగా ఈ విధంగా రవాణా చేస్తున్నారు ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం పచ్చదనం స్వచ్ఛదనం అనే కార్యక్రమంలో భాగంగా వేల కోట్లు ఖర్చు పెట్టి నర్సరీలను పెంచి తద్వారా గ్రామంలో చెట్లను పెంచే కార్యక్రమాన్ని చేపడుతుంటే వీరికి ఎవరు చెప్పారో ఏమోగానీ ఇష్ట రాజ్యాంగ చెట్లను నరికి కల్ప రవాణాకు పాల్పడుతున్నారు కనుక అధికారులచే ఎలాంటి పత్రాలు లేకుండా ఈ చెట్లని గుర్తు తెలియని వ్యక్తులు ఎలా కోసుకొనిపోతారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి వ్యక్తులపైన కల్ప రవాణాకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్ ను అధికారులు స్వాధీన పరుచుకొని వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తు లు తెలియజేస్తున్నారు

## తిరుపతి లడ్డు వివాదంపై జగ్గంపేట జనసేన పార్టీ మరియు హిందూ సంఘాలు నిరసన వ్యక్తం చేశారు..



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** కాకినాడ జిల్లా జగ్గంపేటలో మెయిన్ రోడ్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా శనివారం మధ్యాహ్నం జనసేన పార్టీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో మాజీ జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డూను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అపవిత్రం చేశారన్నారు. జగన్ రెడ్డి పై సిబిఐ ఎంక్వయిరీ వేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లడ్డూ తయారీలో నాణ్యత పాటించకుండా, కాసులకు కక్కుర్తి పడి జంతుకొవ్వు కలిపిన నెయ్యి వాడినట్లు రిపోర్టులు రావడం బాధాకరమన్నారు.దీనిపై కఠిన చర్యలు తీసుకొనకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని రమేష్ హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీవారి లడ్డూ పై వివాదం కలచివేసింది.
## కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ పై వివాదం కలచివేసిందనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ప్రసాదాలు తయారికీ కల్తీ నెయ్యి వినియోగించారంటూ వస్తున్న వార్తలు ఎంతో నిజం తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు ఆ స్వామి ప్రసాదం ప్రతి భక్తుడు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తారు. భక్తులు తో పాటు వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని పంచటం మన పెద్దలు నుంచి ఆచారంగా వస్తోంది. ఇంతటి ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం అలాంటి పవిత్రత భంగం కలిగించే చిన్నపాటి దోషమైనా క్షమార్హం కాదు నిజానిజాలు నిగ్గు తేల్చి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆంధ్రపదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరుకుంటున్నట్లు కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## దుగుమరిలో పౌష్టికాహార మహోత్సవాలు



నార్పల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** మండలం పరిధిలోని దుగుమరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం పౌష్టికాహార మహోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, ప్రేమలత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శివలక్ష్మి, సిడిపిఓ భారతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గర్భవతులు చిన్నారుల తల్లులకు పౌష్టికాహార ప్రాధాన్యత, చిరుధాన్యాల ప్రయోజనాలను తెలిపారు. పౌష్టికాహారంతోనే చిన్నారుల్లో మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మధుమాలిని, సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య, హెల్పర్లు అరుణ, లక్ష్మి, చిన్నారుల తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

రేపల్లె **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**రహదారి విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసి మా పట్టా భూములను స్వాధీనం చేసుకుని నేటి వరకు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమని పట్టణ మాజీ బిజెపి నాయకులు వినపాల సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణకు మూడు నాలుగు ఐదు వార్డుల్లోని ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి తమ స్థలాలను పురపాలక సంఘానికి రాయడం జరిగిందని ఆ సమయంలో అధికారులు మీకు టిడి ఆర్ బాండ్లు ఇస్తామని చెప్పి నేటి వరకు బాండ్లు ఇవ్వలేదన్నారు. గతంలో ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా పురపాలక సంఘం తీసుకున్న పట్టా భూములకు టిడిఆర్ బాండ్లు ఇచ్చారని వాటి వలన కొంతమంది బిల్డర్లు 100కు 40 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి చేశారు అన్నారు ప్రభుత్వం నష్టపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు రూపంలో చెల్లించి ఆదుకోవాలని కోరారు నష్టపోయిన వారందరూ దరఖాస్తు రూపంలో మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్కు సంబంధిత శాఖామంత్రికి లేఖలు పంపించడం జరిగిందని ఆయన తెలియజేశారు

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ పుట్టినరోజు వేడుకలు



పొదిలి **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా దివ్యాంగుల విభాగం కొండరాజు రమణయ్య గారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పొదిలి దివ్యాంగుల విభాగం మండల అధ్యక్షుడు ఆంజనేయులు సారథ్యంలో వైఎస్ఆర్సి దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బందెల కిరణ్ రాజ్ గారి పుట్టినరోజు సందర్భంగా పొదిలిలో వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పొదిలి కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది

## కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి
### మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** టెక్స్టైల్ పార్కుకు బాపూజీ పేరు పెట్టడం అర్హనీయం బాపూజీ కలలను సాకారం చేద్దాం కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం. వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా బాబూజీ వర్ధంతి వేడుకలు పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలి కులస్తులు బాపూజీ విగ్రహానికి పూలమాలలు, నివాళులు స్వాతంత్ర సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని,ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం పద్మశాలి కుల బాంధవులకు ఉందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేడుకలను కులస్తులు ఘనంగా నిర్వహించారు.వరంగల్ కొత్తవాడ, హంటర్ రోడ్డులోని పద్మశాలి సంఘ భవనంలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి నేతలు పూలమాలవేసి నివాళులర్పించి జై మార్కండేయ జై పద్మశాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ విశేష కృషి చేశారని ఆయన సేవలు బీసీ సమాజం మరిచిపోలేనిదని అన్నారు.



బీసీల ఐక్యత కోసం, బీసీల రాజ్యాధికారం కోసం పోరాడిన వ్యక్తి, తెలంగాణ యోధుడు కొండా లక్ష్మణ్ బాబుజి అని గుర్తుకు చేశారు. వరంగల్ లోని టెక్స్టైల్ పార్కు లక్ష్మణ్ బాబుజి పేరు పెట్టడం అర్హనీయమని చెప్పారు. అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆయన ఆలోచనలు, ఆశయాలను తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పద్మశాలీలు రాజకీయంగా మరింత పరిణితి చెందాలని, భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ ,అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్,అధ్యక్షులు చందా మల్లయ్య, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ,వెంగళ వేణుగోపాల్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, వేముల సదానందం, గైని సత్యనారాయణ, పోరండ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దర్భగూడెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఈ కార్యక్రమం



జీలుగుమిల్లి **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి దర్భ గూడెం గ్రామంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జీలుగుమిల్లి మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం చేపట్టారు. మండలంలోని దర్భగూడెం గ్రామంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ చంద్రబాబు వందరోజుల పాలనలో పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అంటున్నారని అన్నారు.



చేసిన పనులను, చేయాల్సిన పనులను ప్రజలవద్దకే వెళ్లి చేస్తున్నామన్నారు. మంచి పనులు చేసిన చంద్రబాబు గురించి ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మన సాంబశివరావు ,కొర్స దుర్గారావు ,అలవాల గంగిరెడ్డి బుడిపుటి చిరంజీవి ,పద్దం వెంకటకృష్ణ కొప్పుల నాగయ్య, చిలక పండు, పీతల వెంకటేశ్వరరావు, కొప్పుల నాగయ్య ఇంగిర్తి వెంకటేష్, కారం సుజాత , కె.దావీద్ రాజ్ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దొప్పలపూడిలో "పోషణ వేడుక "కార్యక్రమం..



పొన్నూరు **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మన్నవ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నవ సెక్టార్ సూపర్వైజర్ శేషమ్మ పాల్గొని పోషక విలువలు కలిగిన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభించి రక్తహీనత తగ్గుతుందని పేర్కొన్నారు.పోషక ఆహారంలో భాగంగా చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. పోషణ వేడుక సందర్భంగా గ్రామం లో ర్యాలీ ప్రదర్శన చేసి పౌష్టికాహార మాసోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. పోషకాహార స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మణి,అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే
# బాబు లడ్డు వివాదం - ఒమ్మి రఘురామ్
### కోర్టులు సుమోటోగా తీసుకొని సమగ్ర విచారణ జరపాలి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :**చంద్రబాబు రాజకీయం కోసం ఎంతకన్నా దిగజారతారని, ఆ దిగజారుడుతనం ఈరోజు కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదాన్ని కూడా వదలలేదని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ అన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి గా యన్ డి ఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ఘోర వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ అటకెక్కించడం, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం జరగడం, విజయవాడ వరదల నివారణ, పునరావాస కల్పనలో ప్రభుత్వ వైఫల్యం, గొప్పగా చెప్పుకొనే అమరావతి మునగడం,ప్రపంచ బ్యాంకు అమరావతి రాజధాని నిర్మాణానికి సానుకూలంగా లేకపోవడం,అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 40 వేల కోట్ల అప్పు, విద్యార్థులు, మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలు తదితర విషయాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబు సృష్టించిన అబద్ధమే తిరుపతి లడ్డులో జంతు సంబంధిత నెయ్యి కలిపారనే వివాదం అని,ఇది కేవలం ప్రజల దృష్టి మరల్చడానికే కానీ వాస్తవం కాదన్నారు. దీని మీద సిట్టింగ్ జడ్జితో గాని, కోర్టు నియమించిన కమిటీతో కానీ సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలి, తప్పు జరిగితే కఠినంగా శిక్షించాలి, జరగకపోతే తప్పుడు ప్రచారం చేస్తు హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీ అధినేత చంద్రబాబు మాయలో పడ్డారు. ఆయన చంద్రబాబు అభిమానిగా ప్రతి తప్పును సమర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి, విశాఖ ఉక్కు ప్రయివేట్ పరం కాకుండా చూడండి, ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు చేయండి, ఆర్థిక పరిస్థితి గురించి ముసలి కన్నీరు కారుస్తూ దోచుకొనే కార్యక్రమం ఆపండి అన్నారు.

## గోదాముల్ని పరిశీలించిన జిల్లా ఏవో



నార్పల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** మండలం లోని చామలూరు, బొందలవాడ, గూగూడు, బి. పప్పూరు గ్రామాల్లో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ శనివారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గోదాముల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఏవో ను సూచించారు. కార్యక్రమంలో మండల ఏవో చిన్న వీరస్వామి, రైతు సేవ కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలో రాష్ట్రం ప్రగతి పథం
### ప్రజా సంక్షేమంతో పాటు.. రాష్ట్ర అభివృద్ధి



నార్పల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజాపాలన వచ్చిందని మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు పేర్కొన్నారు. గతంలో జగన్ రెడ్డి నాయకత్వంలో అరాచక పాలన సాగిందని, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం జన రంజక పాలన సాగిస్తోందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆకుల రామప్ప వీధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలని పంచుతూ, చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పింఛన్ల మొత్తాన్ని ఒకే విడతలో వెయ్యి రూపాయలను పెంచి లబ్ధిదారులకు అందించారని తెలిపారు. గతంలో జగన్ రెడ్డి వెయ్యి రూపాయలను పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు డీఎస్సీ ప్రకటించారని, ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలను, పింఛన్లను అందిస్తున్నారని పేర్కొన్నారు. దీపావళి నుండి పేదలకు 3 సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తరువాత అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను చేపడతారని తెలిపారు. చంద్రన్న ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా ఇసుకను అందివ్వడం జరుగుతోందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభం అయ్యాయని, వరద బాధిత ప్రజలకు సంపూర్ణ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి పెట్టుబడులు తెస్తున్నారని ఆకుల విజయ్ కుమార్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు, ఆకుల కిషోర్, జనసేన పార్టీ నాయకులు తుపాకుల భాస్కర్, వినోదం లోకేష్, బిజెపి మండల నాయకులు కాశి విశ్వనాథ్, బాలుర పాఠశాల కమిటీ చైర్మన్ ఆలమూరు ప్రసాద్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మైసూరా రెడ్డి, వెలుగు ఏపిఎం తిప్పమ్మ, ఆకుల అనిల్, ఆకుల తేజ, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, ఆకుల సుబ్బరాయుడు, గాండ్ల రాము, జెసిబి హరి, సురేష్, నంబర్ సుబ్బరాయుడు, సచివాలయ సిబ్బంది అరుణ, సుధేష్ణ దేవి, యోగేశ్వరి, రామేశ్వరి, రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమంతో పాటు.. రాష్ట్ర అభివృద్ధి



నార్పల **సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజాపాలన వచ్చిందని మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు పేర్కొన్నారు. గతంలో జగన్ రెడ్డి నాయకత్వంలో అరాచక పాలన సాగిందని, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం జన రంజక పాలన సాగిస్తోందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆకుల రామప్ప వీధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలని పంచుతూ, చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళు _న్నారని పేర్కొన్నారు. పింఛన్ల మొత్తాన్ని ఒకే విడతలో వెయ్యి రూపాయలను పెంచి లబ్ధిదారులకు అందించారని తెలిపారు. గతంలో జగన్ రెడ్డి వెయ్యి రూపాయలను పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు డీఎస్సీ ప్రకటించారని, ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలను, పింఛన్లను అందిస్తున్నారని పేర్కొన్నారు. దీపావళి నుండి పేదలకు 3 సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తరువాత అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను చేపడతారని తెలిపారు. చంద్రన్న ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా ఇసుకను అందివ్వడం జరుగుతోందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభం అయ్యాయని, వరద బాధిత ప్రజలకు సంపూర్ణ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి పెట్టుబడులు తెస్తున్నారని ఆకుల విజయ్ కుమార్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు, ఆకుల కిషోర్, జనసేన పార్టీ నాయకులు తుపాకుల భాస్కర్, వినోదం లోకేష్, బిజెపి మండల నాయకులు కాశి విశ్వనాథ్, బాలుర పాఠశాల కమిటీ చైర్మన్ ఆలమూరు ప్రసాద్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మైసూరా రెడ్డి, వెలుగు ఏపిఎం తిప్పమ్మ, ఆకుల అనిల్, ఆకుల తేజ, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, ఆకుల సుబ్బరాయుడు, గాండ్ల రాము, జెసిబి హరి, సురేష్, నంబర్ సుబ్బరాయుడు, సచివాలయ సిబ్బంది అరుణ, సుధేష్ణ దేవి, యోగేశ్వరి, రామేశ్వరి, రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ లో 11వ. యునైటెడ్ కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభోత్సవం....



రామగుండం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఎన్టీపీసీ లో 11వ. యునైటెడ్ కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభోత్సవం శనివారం సెప్టెంబరు 2024న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ప్రారంభించారు. పర్మనెంట్ టౌన్షిప్ స్కేటింగ్ రింక్ నీ ఉద్దేశించి తన ప్రసంగంలో కేదార్ రంజన్ పాండు క్రీడల ప్రాముఖ్యతను, ముఖ్యంగా పిల్లలకు,ఎన్టీపీసీ హోస్ట్ చేయడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోటీ విజయవంతం కావడానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్ తివారీ జనరల్ మేనేజర్,రామగుండం ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు, కె.సి సింఘా రాయ్, జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్), డిప్యూటీ జనరల్ మేనేజర్-ఎచ్ అర్ ,ఎన్టీపీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం తరువాత, పాండు యువకులతో సంభాషించారు, వారికి ప్రోత్సాహం ప్రేరణను అందించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా పిల్లలు హాజరయ్యారు.



## గ్రామాల అభివృద్ధి కూటమి లక్ష్యం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




బుట్టాయిగూడెం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం వీరన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు , జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ పూనెం రాజా సర్పంచ్ తెల్లం వెంకయ్యమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## ఎన్టీపీసీ లో హిందీ పఖ్వాడాపై హిందీ కథల పోటీని

### నిర్వహించిన అధికారిక భాష సీనియర్ మేనేజర్ ఆదేశ్ కుమార్ పాండే ....



రామగుండం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : హిందీ పఖ్వాడా కింద హిందీ పఖ్వాడా 14-28 సెప్టెంబర్ 2024లో హిందీ కథల పోటీని శనివారం 11.30 గంటలకు కోల్ భవన్‌లో నిర్వహించడం జరిగింది.ఇందులో హెచ్.ఎస్. డాక్టర్ తారా కుమారి, శివ కుమార్ దలాల్, నళిన్ కిషోర్, దేవేంద్ర పాటిల్, శుభమ్, శివ కుమార్, హేమంత్ జోషి, కౌశల్ కుమార్, రంజిత్ మిశ్రా తదితరులు ఉత్సాహంగా పాల్గొని హిందీలో ప్రసిద్ధ, విద్యార్థత కథలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ (ఫ్యూయల్ మేనేజ్‌మెంట్) ఏఆర్ రంజన్ దాస్ పాల్గొని ,అందరినీ అభినందించారు, ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ హిందీ దివాస్ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ తరహా కార్యక్రమాల్లో ఎక్కువ మందిని చేర్చుకోవాలని, దీని ప్రభావం పెంచాలని కూడా సూచించారు. ఈ సందర్భంగా అధికారిక భాష సీనియర్ మేనేజర్ ఆదేశ్ కుమార్ పాండే కార్యక్రమాన్ని నిర్వహించి, సమన్వయం చేస్తూ ముఖ్య అతిథికి హిందీ పుస్తకాన్ని బహూకరిస్తూ, హిందీ పక్షం సందర్భంగా నిర్వహించిన ఇతర పోటీలు, కార్యక్రమాల గురించి సవివరంగా వివరించి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు అన్ని పోటీల్లో పాల్గొని హిందీ పఖ్వాడాను విజయవంతం చేయాలనీ కోరారు.



## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### డి ఆర్ డి ఓ ఉమాదేవి

అత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని వనపర్తి జిల్లా డిఆర్డిఓ ఉమాదేవి అన్నారు. శనివారం ఆమె ఆత్మకూరులో నిర్వహించిన స్వచ్ఛతాహి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిన్నంచర్ల గ్రామంలో డిఆర్డిఓ స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు. గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు ,వాడకూడదని పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత మహిళా సంఘాల నినాదంతో గ్రామంలో ప్లాస్టిక్ వద్దు స్టీల్ ముద్దు ధ్యేయంతో గ్రామంలో స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. భాగంగా నూతనంగా.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత గ్రామంగా పిన్నంచర్ల గ్రామాన్ని తీర్చిదిద్దుదామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ డెవలప్మెంట్ అధికారి సుజాత,ఎంపీఓ శ్రీరాంరెడ్డి, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్,ఏపిఎం వెంకట్ గ్రామ సంఘ అధ్యక్షురాలు,కార్యదర్శి కోఆర్డినేటర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అన్వర్ పాషా,గ్రామ విఓఏలు ఇంద్రావతి,రవి పినంచర్ల మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలతో మానసిక ఉల్లాసం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు స్కూల్ మరియు కాలేజ్ గ్రామం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోలవరం నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు మరియు సెలెక్షన్స్ కార్యక్రమాన్ని నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు.. కోకో, కబాడీ, వాలీబాల్, షటిల్, చెస్, బ్యాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము సిబ్బంది, పీడీలు మరియు పిఈటిలు హాజరవడం జరిగింది..



## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### డి ఆర్ డి ఓ ఉమాదేవి



అత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని వనపర్తి జిల్లా డిఆర్డిఓ ఉమాదేవి అన్నారు. శనివారం ఆమె ఆత్మకూరులో నిర్వహించిన స్వచ్ఛతాహి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిన్నంచర్ల గ్రామంలో డిఆర్డిఓ స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు. గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు ,వాడకూడదని పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత మహిళా సంఘాల నినాదంతో గ్రామంలో ప్లాస్టిక్ వద్దు స్టీల్ ముద్దు ధ్యేయంతో గ్రామంలో స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. భాగంగా నూతనంగా.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత గ్రామంగా పిన్నంచర్ల గ్రామాన్ని తీర్చిదిద్దుదామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ డెవలప్మెంట్ అధికారి సుజాత,ఎంపీఓ శ్రీరాంరెడ్డి, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్,ఏపిఎం వెంకట్ గ్రామ సంఘ అధ్యక్షురాలు,కార్యదర్శి కోఆర్డినేటర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అన్వర్ పాషా,గ్రామ విఓఏలు ఇంద్రావతి,రవి పినంచర్ల మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం జనసేన గ్రామ ప్రెసిడెంట్ దాసరి నాని



టి.నరసాపురం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం తిరుమలరావుపేట పంచాయితీలో ఇంటింటికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ దాసరి నాని మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ పవన్ కళ్యాణ్ తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసిందిఅన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఎంపీటీసీలు సర్పంచులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ రైతుబంధు నిధులు విడుదల చేయాలని పాలకుర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి పిలుపు....

### అధికార పార్టీ ఆదేశాలతో ధర్నాను విఫలం చేసినా పోలీసులు.....



రామగుండం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : రైతు రుణమాఫీ రైతుబంధు నిధులు విడుదల చేయాలని పాలకుర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాను విఫలం చేయాలని అధికార పార్టీ ఆదేశాలతో,శనివారం ఉదయం 6 గంటలకే కౌశిక హరి ఇంటిలోకి ప్రవేశించి బెడ్ రూమ్ డోర్ కొట్టడం చేశారు. ఒక్క లేడీ కానిస్టేబుల్ కూడా లేకుండా మహిళ నాయకురాలు కౌశిక లత ఇబ్బంది పెట్టాలని చూడడం, అమానుషం ఇల్లంతా చిందరవందర చేసే అత్యుత్సాహం ప్రదరిశించిన పోలీసులు ఎవరి ప్రోద్బలంతో అనుమతి లేకుండా ఇంటిలోకి ప్రవేశించారో చెప్పాలని, మా నాయకుడు ఇంట్లో లేకుండా ఇంటిలోకి ప్రవేశించడం ఏంటని అక్కడికి చేరుకున్న కార్యకర్తలు పోలీసులతో ఆందోళనకు దిగారు. ఈ ఘటనను ఖండిస్తున్నామని బిఆరెస్ కార్యకర్తలు మద్దికుంటా శంకర్ దారంగుల కుమార్, కుక్క గంగ ప్రసాద్, బోనగిరి కుమార్, శెట్టి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు,



పటాన్చెరు నియోజకవర్గంలో, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : స్వరాష్ట్రం కోసం పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ : నీలం మధు ముదిరాజ్ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, మాణిక్యరావు, రవి చారి, దిలీప్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిని అపవిత్రం చేశారంటూ కొత్తోటలో కాగడాలతో నిరసన.



మొగల్తూరు, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద హిందూ దేవాలయం పెద్ద తిరుపతి వెంకటేశ్వరస్వామి లయాన్ని వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేసిందంటూ మండలంలోని కొత్తోట గ్రామంలో గ్రామస్థులు, హిందూ ధార్మిక సంఘ సభ్యులు ఆద్వర్యంలో శనివారం సాయంత్రం కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో అవునెయ్యికి బదులు జంతు కొవ్వును వినియోగించడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన ఈదురాఘతంలో విషయాన్ని నిగ్గుతేల్చి సంబందిత వ్యక్తులు, అధికారులపై కఠిన చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేసిన దురాగతానికి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సత్తినేని శ్రీనివాస తాతాజీ, గట్టెం శ్రీను. మేడిది బాబ్జి ,సత్తినేని విజయభాస్కరరావు, లింగం ఏడుకొండలు, కొపనాతి తాతయ్య, సత్తినేని రాజు, ఆకుల శ్రీను, సిహెచ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మస్తీపురంలో గ్రామసభ.. హాజరైన అధికారులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా మస్తిపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి తహసిల్దార్ బి రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు గ్రామ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో కొత్తగా గ్రామపంచాయతీ, ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేందుకు గ్రామపంచాయతీ 10% భూమిలో నిర్మించాలని తీర్మానాలు చేశారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించారు గ్రామంలో వీధిలైట్లు డ్రైనేజీ నిర్మాణాలు వంటి అభివృద్ధి పనుల పై చర్చలు జరిగినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాత గ్రామ పెద్దలు సత్యన్న, మునెప్ప సీఎం కురుమూర్తి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతోటి జాగ్రత్తగా ఉండాలి

### -ప్రాణ రక్షణకు ప్రతి ఒక్కరు హెలిమెంట్ దరించాలి

### -హెచ్ యం పాడు ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : పట్టణాలల్లోనే కాకుండ గ్రామాలల్లో కూడ సైబర్ నేరగాళ్ళు ఎక్కువయ్యారని వారితో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని హనుమంతునిపాడు సబ్ఇన్స్పెక్టర్ కె మాధవ రావు అన్నారు. శనివారం స్థానిక మండలకేంద్రంలో ప్రజలకు పలు విష యాలపై అవగాహనాకలించారు. ద్విచక్ర వాహనములు నడిపేవారు వారి ప్రాణరక్షణకు హెలిమెంట్ తప్పనిసరిగా ఉపయో గించలన్నారు. మద్యం త్రాగి వాహనములునడిపి ప్రాణాలకు ముప్పుతెచ్చుకోవద్దని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## లేబర్ కోడ్ ల రద్దుకై ఐక్యంగా ఉద్యమిద్దాం....

### -కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదాం...

### -ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం...




రామగుండం సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : శనివారం గోదావరిఖనిలో పెద్దపల్లి కరీంనగర్ మంచిర్యాల జిల్లాల ఐఎఫ్టియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం హాజరై మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అత్యంత నివాంక సంఘాల కార్మిక చట్టాలను కాలరాస్తున్నది, నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించిన లేబర్ కోడ్లను బలవంతంగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నది. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును అందులో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సొమ్మును ప్రైవేటు వారికి అప్పగించే విధంగా ,రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తు, సంక్షేమ బోర్డును ప్రైవేటీకరించేందుకు సిద్ధమవుతున్నది. 2017 నుంచి వేతనాల సవరణ లేక కాంట్రాక్టు కార్మికులంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కనీస వేతనాలను ఇంతవరకు సవరించలేదు. కార్మిక వర్గం ఐక్యంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను త్రిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నదనీ, బలమైన ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పుకొట్టగలుగుతాం. డిసెంబర్ 23న. దేశవ్యాప్తంగా జరిగే బ్లాక్ డేను కార్మిక వర్గం ఐక్యంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, ఆడెపు శంకర్ మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, భీమయ్య, తూళ్ళ శంకర్ గొల్లపల్లి చంద్రయ్య, గుమ్మడి వెంకన్న, కమలాకర్ ,లింగయ్య , సదానందం, లక్ష్మణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి కె పాలెంలో ఇది మంచి ప్రభుత్వం



కాకుమాను సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : మండల పరిధిలోని బికె పాలెం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినా సందర్భంగా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధి పై పనిచేసిన సంక్షేమం, మరింత చేరువుగా ప్రజలకు చేరే విధంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కార్యక్రమంలో మాట్లాడారు. గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు దిమ్మతిరిగే జవాబు ఇవ్వటంతో, వైసీపీ పాలనలో జరిగిన అనేక అవినీతిపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు సైతం సస్పెండ్ కావడం పట్ల నిదర్శనమని అన్నారు. తిరుపతి తిరుమల దేవస్థానంలో లడ్డు ప్రసాదం విషయంలో కూడా ఇంత దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడటం దుర్మార్గ చర్య అని, కూటమి ప్రభుత్వం పనులు చేసే ప్రభుత్వమని మంచి ప్రభుత్వమని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను, రాష్ట్రాన్ని మోసం చేసిన ప్రభుత్వం వైసిపి అని, మన కూటమి ప్రభుత్వం నరేగా పథకం ద్వారా రెండు కోట్ల రూపాయలు మన నియోజకవర్గ అభివృద్ధికి అందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నువ్వుల సునీల్ చౌదరి, గడ్డం శ్రీనివాసరావు,సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా.వీరయ్య చౌదరి, టి డి పి నాయకులు నక్కల.అగస్టీన్ నల్లమోతు.పూర్ణచంద్రరావు,మామిల్లపల్లి.రాంగోపాల్ ,గ్రామ సర్పంచ్ మెరిగల. శాంత కుమారి,మండల తహసీల్దార్ బి వెంకట స్వామి, ఎంపీడీవో బి రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి ప్రేమకుమారి, మండల శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జగ్గంపాలెంలో ప్రజావేదిక ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 21 (జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో శనివారం గంగవరం మండలంలోని జగ్గంపాలెం,జీఎం పాలెం గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు ఈ కార్యక్రమంలో వారు ఇంటికి తిరుగుతూ గడిచిన 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పనులు నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటన, పింఛన్ల పెంపు, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు,అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలు రూ.5 లకే భోజనంపథకం పునః ప్రారంభం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఇలా ఎన్నో రకాలైన పనులు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో గంగవరం మండలం ప్రజలు,రంపచోడవరం నియోజకవర్గ సమన్వయకర్త చెల్లుబోయిన శ్రీనివాసరావు,అధికారులు,గంగవరం, రంపచోడవరం ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

